నమస్తే తెలంగాణ
మహబూబాబాద్
5 | వరంగల్, బుధవారం 23 ఏప్రిల్ 2025 | MAHABUBABAD

ఐనవోలు: కక్కిరాలపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన వారితో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

సభకు వచ్చేలా చైతన్యం చేయాలి

- 25 ఏళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి/కరీమాబాద్/ఐనవోలు, ఏప్రిల్ 22 : బీఆర్ఎస్ ఉద్యమ పోరాటాలు, గత పదేండ్లలో అందించిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు విడమరిచి చెబుతూ బహిరంగ సభకు వచ్చేలా చైతన్యవంతులను చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం రాయపర్తిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ అధ్యక్షతన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అలాగే వరంగల్ 43వ డివిజన్‌లో సభ కోసం తరలిరావాల ని ప్రచారం చేపట్టారు. గోడలకు వాల్‌పోస్టర్లు అతికించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు ప్రజలను తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో తరలించాలని అన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షురాలు ఎల్లావుల లలితాయాదవ్, నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, పూస మధు, కర్ర రవీందర్‌రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, కుందూరు యాదగిరిరెడ్డి, చిలువేరు సాయిగౌడ్, చందు రామ్‌యాదవ్, ఉబ్బని సింహాద్రి, సంకినేని ఎల్లస్వామి, పోలెపాక భిక్షపతి, చందు సతీష్‌యాదవ్, గబ్బెట యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ కంజర్ల రమేశ్, మాజీ ఉపసర్పంచ్ బొల్లం ప్రకాశ్‌తో పాటు సుమారు 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి దయాకర్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ బోగస్ మాటలు చెప్పి ప్రజలను బోల్తా కొట్టించిన కాంగ్రెస్ పార్టీని తొందరలోనే బొందపెట్టే రోజులు వస్తాయన్నారు. పార్టీలో చేరిన వారిలో కాటబోయిన కుమారస్వామి, గాడుదల లింగయ్య, చిర్ర రాజేందర్, తల్లపెల్లి నాగరాజు, మడ్లపల్లి రాజు, ఆరూరి అరుణ్, నూనె సాంబరాజు, జోగు సతీశ్, జోగు రమేశ్, ఆరూరి లలిత, ఆరూరి పూల, బర్ల సుమలత, అరూరి అనిత తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపల్లి చందర్‌రావు, మండల కన్వీనర్ మోహన్, మండల ఇన్‌చార్జి గోపాల్‌రావు, నాయకులు సురేశ్, సోమయ్య, దేవదాసు, రఘువంశీ, కొంరయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

అక్రమ కేసులకు బెదిరేది లేదు

- ప్రజలంతా కేసీఆర్ పాలనను కోరుకుంటున్నరు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నరు
- రజతోత్సవ సభను చూసి సీఎం రేవంత్‌కు దడపుట్టాలి
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, ఏప్రిల్ 22 : బీఆర్ఎస్ కార్యకర్తలు భయమెరుగని నిప్పు కణికలని, కాంగ్రెస్ నాయకుల అక్రమ కేసులకు బెదిరేది లేదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎన్నికలకు ముందు పుస్తెలు, బంగారం, ఇండ్లు అమ్ముకున్నానని దొంగ ఏడుపు నటించడంతో ప్రజలు గెలిపించారని, ఆ తర్వాత అభివృద్ధిపై ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కోసం మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సీఆర్ నగర్, జవహర్‌నగర్ కాలనీ, పుల్లూరి రామయ్యపల్లి మహబూబ్‌పల్లి, గండ్రపల్లి, బీసీ కాలనీల్లో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో గండ్ర పాల్గొన్నారు. పుల్లూరి రామయ్యపల్లిలో 100 బైక్‌లతో నిర్వహించిన ర్యాలీలో రమణారెడ్డి పాల్గొన్నారు. ఆయా సమావేశాల్లో గండ్ర మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను పేదలకు ఇచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే ఎందుకు భయపడుతున్నాడో చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్లు తెచ్చానని చెబుతున్న ఎమ్మెల్యే ఎవరికిచ్చాడో తెలపాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు కాలం చెల్లిందని, స్థానిక ఎమ్మెల్యే అహంకార ధోరణితో నియోజకవర్గంలో ఆ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. ప్రజలంతా కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని, గతంలో ఆయన చేసిన అభివృద్ధిని చర్చించుకుంటున్నారన్నారు. 16 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారన్నారు. రజతోత్సవ సభకు ప్రతి వార్డు నుంచి 300 మంది వరకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు వచ్చే జనసంద్రాన్ని చూసి సీఎం రేవంత్‌కు దడపుట్టాలన్నారు. సమావేశాల్లో పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్ యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేశ్, అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, మాజీ కౌన్సిలర్లు బద్ది సమ్మయ్య, జక్కం రవికుమార్, ముంజంపల్లి మురళీధర్, నాయకులు బండారి రవి, తోకల విజేందర్‌రెడ్డి, బీబీ చారి, బుర్ర సదానందం, కట్కోజుల రాజు, రామారావు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు

సభకు ప్రచార అనుమతులు ఇవ్వాలి

గ్రేటర్ కమిషనర్‌కు బీఆర్ఎస్ కార్పొరేటర్ల వినతి

వరంగల్, ఏప్రిల్ 22 : ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నగరంలో ఫ్లెకీలు, పార్టీ జెండాలు ఏర్పాటు చేసేందుకు అనుమతివ్వాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను కోరారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసిన వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ సభ కోసం పార్టీ ఆధ్వర్యంలో వాల్ పెయింటింగ్స్, సిక్కర్లు, బంటింగ్ ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సభ పూర్తయే వరకు తొలగించకుండా ఆదేశాలివ్వాలని కమిషనర్‌ను కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, కార్పొరేటర్లు మరుపల్ల రవి, దిడ్డి కుమారస్వామి, సిద్దం రాజు, ఆవాల రాధి కారెడ్డి, బొంగు అశోక్‌యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, ఇమ్మడి లోహిత, నాయకులు మసూద్, రాజు, నర్సింగరావు తదితరులు ఉన్నారు.

ఐపీఎస్ కావాలన్నదే నా లక్ష్యం

గుగులోత్ జితేందర్ నాయక్

కృష్ణకాలనీ, ఏప్రిల్ 22 : ఎలాంటి శిక్షణ లేకుండా ఇంట్లోనే ఉండి చదువుకుంటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రానికి చెందిన గుగులోత్ జితేందర్ నాయక్ 855 ర్యాంకు సాధించాడు. జితేందర్ తండ్రి భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి వర్క్‌షాపులో ఉద్యోగి. 2021లో బీటెక్ పూర్తి చేసిన జితేందర్ 2022లో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఏడాది పాటు ఉద్యోగం చేశాడు. ఈ తర్వాత ఉద్యోగం మానేసి 2023 నుంచి ఇంట్లోనే ఉంటూ పరీక్షకు సిద్ధమయ్యాడు. రెండేళ్ల పాటు ఎలాంటి శిక్షణ లేకుండా సొంతంగా చదువుకున్నానని చిన్నప్పటి నుంచి ఐపీఎస్ కావాలన్నదే లక్ష్యమని జితేందర్ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి తలసాని, పక్కన ఎమ్మెల్సీలు పోచంపల్లి, తక్కళ్లపల్లి, ఎమ్మెల్యే గోపాల్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు వాసుదేవరెడ్డి, సతీశ్‌రెడ్డి, నాగుర్ల , బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమల్లు

దేశం అబ్బురపడేలా కేసీఆర్ పాలన

పదేండ్లు బీఆర్ఎస్ హయాంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

- 16 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అభాసుపాలు
- మాజీ మంత్రి తలసాని
- 6 గ్యారంటీలతో కాంగ్రెస్ మోసం : ముఠా గోపాల్, ముషీరాబాద్ ఎమ్మెల్యే
- 2వేల మంది వలంటీర్లతో సేవలు : దాస్యం వినయ్‌భాస్కర్, జిల్లా అధ్యక్షుడు

ఎల్కతుర్తి, ఏప్రిల్ 22 : తెలంగాణ ప్రజలే కాకుండా యావత్ దేశం అబ్బురపడేలా కేసీఆర్ పాలన సాగిందని, పదేళ్లలో ప్రజలు సంతోషంగా, సుభిక్షంగా ఉన్నారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. ఎల్కతుర్తి సభ ప్రాంగణాన్ని మంగళవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. సభ ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఉన్నాయని, కుంభమేళాను తలపించేలా సభ జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అనేక రాజకీయ పార్టీలు ఉన్నప్పటికీ బీఆర్ఎస్‌కు ఉన్న ప్రత్యేకత వేరని, తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. 1969లో తెలంగాణ మూమెంట్ జరిగి, ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమంలో 400మంది అమరులయ్యారని గుర్తుచేశారు. 1972 పార్లమెంట్ ఎన్నికల్లో 11 స్థానాలు గెలిచినప్పటికీ జాతీయ పార్టీల ముందు లొంగిపోయారని విమర్శించారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని కళ్లారా చూసిన తర్వాత తెలంగాణ వస్తేనే ఈ ప్రాంతం బాగుపడుతుందని డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి 2001లో కేసీఆర్ గులాబీ జెండా పట్టుకున్నారని చెప్పారు. మలిదశ ఉద్యమానికి కేసీఆర్ నాయకత్వం వహించి అనేక ఉద్యమాలు, మార్చ్‌ఫాస్ట్‌లు, సకలజనుల సమ్మె ఇలా అనేక రీతుల్లో ఉద్యమాన్ని నడిపారని వివరించారు. తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో నినాదంతో ఆమరణ నిరాహార దీక్షకు వెళ్తుండగా అరెస్టు చేసి ఖమ్మం జైలుకు పంపారన్నారు. తర్వాత ని మ్స్‌లో కూడా ఆమరణ దీక్ష చేస్తుండగా దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రకటన చేసిందన్నారు. కానీ తెలంగాణ తాము ఇచ్చామని చెప్పుకుంటున్నారని, రాష్ట్రాన్ని ఎవరూ ఇవ్వలేదని, తెలంగాణ సమాజాన్ని మేలుకొలిపి పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లి దశదిశలా ఉద్యమాన్ని వ్యాప్తి చేసి స్వయంపాలన కావాలనే లక్ష్యంతో కేసీఆరే తెలంగాణ సాధించారని పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా, సుభిక్షంగా ఉన్నార ని, దేశం అబ్బురపడేలా పాలన చేశారని కొనియాడారు. నేటి కాంగ్రెస్ పాలన ఎలా ఉం దో ప్రజలు చూస్తున్నారని, అనుకోకుండా ఓటు వేసి గోస పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. 16 నెలల్లో ఇంతలా అభాసుపాలైన ప్రభుత్వం దేశంలో బహుషా ఏ ప్రభుత్వం లేదని చెప్పారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు మనం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదని, వారికి వారే భూస్థాపితం అవుతారని ఎద్దేవా చేశారు. ఎల్కతుర్తి సభ ఏర్పాట్లు బాగున్నాయని, వాస్తవానికి రాష్ట్రంలో భారీ సభలు పెడుదామంటే స్థలాలు దొరకవడం లేదన్నారు. దీనికి కారణం తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అద్భుతంగా అభివృద్ధి చేయడమేనని చెప్పారు. ఉద్యమం నుంచి వచ్చిన పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకోవడం చారిత్రాత్మకమని తలసాని అభివర్ణించారు. సమావేశంలో ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకన్న, వాసుదేవారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, పార్టీ మండలాధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, నాయకులు తంగెడ మహేందర్, ఎల్తూరి స్వామి, తంగెడ నగేశ్, గొల్లె మహేందర్, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, వేముల శ్రీనివాస్, గుండేటి సతీశ్, జడ్పన్, రాజేశ్వర్‌రావు, కోరె రాజుకుమార్, చిట్టి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ మోసం

ఆరు గ్యారెంటీలు, 420 మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రజల్ని నిలువునా ముంచింది. అందుకే ప్రజలు ఛీకొడుతున్నారు. కేసీఆర్ రజతోత్సవ సభ పెడుతున్నారంటే ప్రజలంతా సభకు రావడానికి ఉవ్విళ్లూరుతున్నారు. ఎన్నో ఏండ్లు పోరాడినా రాని తెలంగాణను కేసీఆర్ అకుంఠిత దీక్షతో పోరాడి స్వరాష్ట్రాన్ని సాధించారు. సాధించిన తెలంగాణలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు జనరంజక పాలన అందించారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా చేశారు. రాష్ట్రంలో మళ్లీ కరంటు కోతలు మొదలయ్యాయి. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను గెలిపించుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారు. – ముఠా గోపాల్, ముషీరాబాద్ ఎమ్మెల్యే

2వేల మంది వలంటీర్లతో సేవలు

రజతోత్సవ బహిరంగ సభకు వచ్చే లక్షలాది మంది ప్రజలకు సేవలందించేందుకు 2వేల మంది గులాబీ సైనికులను సిద్ధం చేశాం. ఎల్కతుర్తిలో సభా నిర్వహించాలని అనుకున్నప్పుడు రైతులు స్వయంగా ముందుకు వచ్చి 1500 ఎకరాలు ఇవ్వడం సంతోషకరం. సభికుల కోసం సుమారు లక్షా 50వేల కుర్చీలను ఏర్పాటు చేస్తున్నాం. వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లను సైతం సిద్ధం చేస్తున్నాం. వివిధ రూట్లలో వచ్చే వాహనాలకు పార్కింగ్ స్థలాలను ఏ నియోజకవర్గానికి ఎక్కడ కేటాయించామో చూపిస్తున్నం.

– దాస్యం వినయ్‌భాస్కర్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు

కాంగ్రెస్‌పై ప్రజలకు నమ్మకం లేదు

- మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో 50 మంది చేరిక

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 22 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని, బీఆర్ఎస్ వైపు ప్రజలు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మానుకోటలో నిర్వహించిన సమావేశంలో మండలంలోని జర్పులతండాకు చెందిన గుగులోత్ వెంకన్న, గోవింద్, రవీందర్, రాము, శ్రీను, ప్రసాద్, సంక్యాతో పాటు 50 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి శంకర్‌నాయక్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ శ్రేణులు గ్రామాల్లో తిరిగే పరిస్థితి లేదని, ఎక్కడ చూసినా హామీల అమలుపై ప్రజలు నిలదీస్తున్నారన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన కేసీఆర్ పాలనను మళ్లీ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్‌పై నమ్మకం లేక పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్‌లో చేరేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు బీఆర్ఎస్ అండగా ఉంటుందని శంకర్‌నాయక్ హామీ ఇచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లునావత్ అశోక్ నాయక్, నర్సింగ్ వెంకన్న, బొబ్బ వెంకటరెడ్డి, దాము నాయక్, బాలు సురేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నేతలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శంకర్ నాయక్

తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్

మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేటలో వాల్ రైటింగ్ చేస్తున్న రెడ్యానాయక్

నర్సింహులపేట, ఏప్రిల్ 22 : తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని, ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో యూత్ నాయకుడు బండి రమేశ్ ఆధ్వర్యంలో బహిరంగ సభకు సంబంధించి వాల్ రైటింగ్ రాశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కనీసం జీపీల బిల్లులు కూడా చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయలేదని, సర్కారు వైఫల్యాలను ప్రజలకు వివరించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేలా కార్యకర్తలు పనిచేయాలన్నారు. రెడ్యాతో పాటు కర్ల నాగన్న, జగదీశ్వర్, రావుల శ్రీను, ఎండీ మదార్, సతీశ్ తదితరులున్నారు.